# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 49 గురువారం 17 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /


### విద్యుత్తు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు

# ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.

**-జీతాలు పెంచుతూ, బీమా సదుపాయం కల్పిస్తూ సీఎం జగన్ నిర్ణయం.**


ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 16:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్తు శాఖలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు జీతాలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ శాఖలోని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం 37 శాతం వేతనాలు పెంచింది. ఈ మేరకు విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో విద్యుత్ శాఖలోని దాదాపు 27,000 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. దీంతోపాటు ఉద్యోగులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కాంట్రాక్ట్ ఏజెన్సీలను ప్రభుత్వం ఆదేశించింది. సీఎం జగన్ తీసుకున్న నిర్ణయంతో విద్యుత్ శాఖలోని పొరుగు సేవల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో విద్యుత్ శాఖలోని దాదాపు 27,000 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది.

రూ.21 వేలకు పెరగనున్న ఉద్యోగుల ఆదాయం.

ఇటీవల పెరిగిన జీతాల వల్ల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆదాయం రూ.21వేలకు పైగా చేరింది. అదనంగా, ఉద్యోగులకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కాంట్రాక్ట్ ఏజెన్సీలను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యుత్ శాఖలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై సానుకూల ప్రభావం చూపుతుందని, వారికి మెరుగైన వేతనం, బీమా కవరేజీని అందజేస్తుండటంతో ప్రభుత్వానికి అండగా ఉండనున్నారు.



## అర్హతలేని వాడు రాష్ట్రాన్ని ఏలుతున్నాడు..



: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తమదే అనే భ్రమలో జగ్గు భాయ్ అండ్ గ్యాంగ్ ఉన్నారు అని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జగ్గు భాయ్ గ్యాంగ్ భ్రమలను త్వరలోనే తొలగిస్తామని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.తాడేపల్లి గూడెం నియోజకవర్గం జనసేన పార్టీ శ్రేణుల సమావేశంలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వలంటీర్లే వైసీపీకి ప్రైవేటు సైన్యం అని ఆరోపించారు. సాక్షి పేపర్ కోసం ఏటా రూ. 48 కోట్లు ప్రజాధనం లూటీ చేస్తున్నారని పవన్ ఆరోపించారు. అర్హతలేని వాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏలుతున్నాడు అంటూ పవన్ కల్యాణ్ ఘాటు విమర్శలు చేశారు.

## గ్రేటర్ లో 75 వేల డబుల్ బెడ్రూంల పంపిణీ..

**వచ్చే వారంలో పంపిణీ ప్రారంభిస్తామన్న మంత్రి కేటీఆర్**

- లబ్దిదారుల వెరిఫికేషన్ ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులకు ఆదేశాలు

- మంత్రులు తలసాని, సబిత, మహమూద్ అలీ, మల్లారెడ్డిలతో కేటీఆర్ భేటీ



గ్రేటర్ పరిధిలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లను వచ్చే వారం నుంచి లబ్దిదారులకు అందించనున్నట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. తొలివిడతలో దాదాపు 75 వేలకు పైగా డబుల్ బెడ్రూంలను పంపిణీ చేస్తామని చెప్పారు. ఈమేరకు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ లతో ఆయన సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ అధికారులు కూడా హాజరైన ఈ భేటీలో డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీపై చర్చ జరిగిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వెరిఫికేషన్ పక్రియ కూడా దాదాపు పూర్తికావచ్చిందని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.జీహెచ్ఎంసీలో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి, పేదలకు పంచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన 70 వేల ఇళ్లతో పాటు చివరి దశలో ఉన్న మరో ఐదు వేల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి వచ్చే వారం నుంచి లబ్దిదారులకు అందజేస్తామని వివరించారు. గ్రేటర్ లో ఇప్పటికే 4,500 లకు పైగా ఇళ్లను లబ్దిదారులకు అందించినట్లు మంత్రి తెలిపారు. లబ్ధిదారుల గుర్తింపు, ఎంపికలో రాజకీయ నేతల జోక్యం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు కేటీఆర్ వివరించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం పరిశీలించి, అర్హులను గుర్తించిందని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం తీపికబురు..

# కీలక ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్




కేంద్ర కేబినెట్‌లో తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మహబూబ్ నగర్, డోన్, బీబీనగర్, గుంటూర్, ముద్కేడ్, మేడ్చల్ రైల్వే డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.విజయనగరం, ఖుర్దార్, విజయనగరం రోడ్డు మూడవ లైన్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో రెండు రాష్ట్రాల్లో కలిపి పలు రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. నగర్-డోన్ రెండో లైన్ ద్వారా హైదరాబాద్-బెంగళూరు మధ్య 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు.బీబీనగర్-గుంటూరు డబ్లింగ్ పనుల ద్వారా మూడు నగరాలకు మేలు జరుగుతుందన్నారు. విజయవాడ, హైదరాబాద్, చెన్నై నగరాల మధ్య ప్రయాణం మరింత సులభతరం, హైదరాబాద్ -చెన్నై మధ్య 76 కిలోమీటర్ల ప్రయాణ దూరం తగ్గనుందని అన్నారు. రూ. 3,238 కోట్ల వ్యయంతో 239 కి.మీ మేర డబ్లింగ్ పనులు జరగనున్నాయి. కొత్త రైల్వే నిర్మాణ ప్రాజెక్టులు పూర్తి అయితే మరిన్ని వందేభారత్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తాయని అన్నారు. గూడ్స్ రవాణాకు కూడా ప్రయోజనం ఉంటుందన్నారు.



## చేతివృత్తుల వారికి విశ్వకర్మ పథకం

ఆగస్ట్ 15న ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట నుండి విశ్వకర్మ పథకాన్ని ప్రకటించగా.. కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద చేతివృత్తుల వారికి రాయితీపై రుణాలు ఇస్తారు. బుధవారం కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. అనంతరం కేంద్రమంత్రులు అనురాగ్ ఠాకూర్, అశ్వినీ వైష్ణవ్‌లు కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి రూ.2 లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. గరిష్ఠంగా 5 శాతం వడ్డీతో ఈ రుణాలు పొందవచ్చు. ఇందుకు రూ.13 వేల కోట్లను కేంద్రం వెచ్చించనుందన్నారు. దీంతో 30 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.చేతివృత్తుల వారికి రోజుకు రూ.500 ఉపకారవేతనంతో మెరుగైన శిక్షణ ఇస్తామని, శిక్షణ తర్వాత పరికరాల కొనుగోలు కోసం రూ.15వేల కోట్ల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఆ తర్వాత రాయితీతో తొలుత రూ.1 లక్ష రుణం వడ్డీపై ఇస్తామని, తొలి విడత సద్వినియోగం చేసుకుంటే రెండోవిడత ఇస్తామన్నారు. ఈ పథకంతో ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన సంప్రదాయ కళాకారులు, చేనేతకారులు, స్వర్ణకారులు, వడ్రంగులు, రజకులు, క్షురకుల కుటుంబాలకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి ఈ పథకాన్ని ప్రారంభిస్తామన్నారు.

## చంద్రయాన్-3 లో కీలక ఘట్టం.. చివరి కక్ష్యలోకి చేరిన స్పేస్ క్రాఫ్ట్

చంద్రుడిపై పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన చంద్రయాన్-3 ప్రాజెక్టులో మరో కీలక ఘట్టం బుధవారం నాడు పూర్తయింది. స్పేస్ క్రాఫ్ట్ కక్ష్య తగ్గింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో స్పేస్ క్రాఫ్ట్ కక్ష్య తగ్గింపు ప్రక్రియలన్నీ ముగిసాయని, చంద్రుడిపై తిరిగేందుకు ఇదే చివరి కక్ష్య అని పేర్కొన్నారు. ప్రస్తుతం చంద్రయాన్-3 స్పేస్ క్రాఫ్ట్ చంద్రుడి ఉపరితలానికి 153 కి.మీ. ఐ 163 కి.మీ. దూరంలో తిరుగుతోందని వివరించారు.

గురువారం ఉదయం ప్రొపల్షన్ మాడ్యుల్ నుంచి ల్యాండర్ మాడ్యుల్ విడిపోయే ప్రాసెస్ చేపడతామని ఇస్రో శాస్త్రవేత్తలు తెలిపారు. ఇకపై ల్యాండర్ మాడ్యుల్ (ల్యాండర్, రోవర్) సొంతంగా చంద్రుడి చుట్టూ చక్కర్లు కొడుతూ క్రమంగా కిందకు దిగుతుందని పేర్కొన్నారు. అంతా సాఫీగా జరిగితే ఈ నెల 23న ల్యాండర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టనుందని తెలిపారు.

# లబ్ధిదారులతో ఎమ్మెల్యే శిల్పా ఇంటి ముందు ఆందోళన.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
నంద్యాల పట్టణంలో రెండు లక్షలకు పైగా జనాబా, అధిక సంఖ్యలో ముస్లిం దళితులు నివాసముంటున్నారు. జిల్లా కేంద్రం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంటి స్థలం లేని నిరుపేదలు ఉండకూడదని అన్నారు కానీ, నంద్యాల పట్టణంలో వాలంటీర్ల ద్వారా 13,500 మందిని గుర్తించారు కానీ వారికి పట్టాలు మంజూరు చేయలేదు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాల మూడు నెలలు కావస్తున్న పేదలు ఉండటానికి స్థలాలు లేవు, అందులో భాగంగా సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం ద్వారా నిరుపేదలకు ఇంటి స్థలం కోసం అప్లికేషన్లు పట్టుకొని టేక్కే మార్కెట్ యార్డ్ నుండి లబ్ధిదారులు 500 మందితో ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇంటి ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన వహించి నడిపించారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏ సుబ్బరాయుడు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి సోమన్న ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు అధ్యక్షులు భూమిని శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ గోసు పాడు మండల కార్యదర్శి హరినాథ్ సహాయ కార్యదర్శి గోకారి ర్యాలీ ముందు భాగంలో నడిచి ప్రసంగించారు.
ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ..
పట్టణంలో ఇళ్ల స్థలాలకై సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో భూ పోరాటం నిర్వహించి వాటిలో గుడిసెలు వేసి ఇండ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారన్నారు. ప్రభుత్వ అధికారులు మాకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి దశాబ్దాలు గడుస్తున్నా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రతి ఒక్కరి కి అర్జీ ఇచ్చిన తొమ్మిది నెలలలో ఇంటి స్థలాన్ని వారికి కేటాయిస్తామని తెలిపారని వారన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో వాలెంటర్లు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించడంలో ఎందుకు వైఫల్యం చెందారని వారు అన్నారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఉక్సబోర్డు స్థలాలు ఎవరు అధికారంలో ఉంటే వారికి ఆ భూములను కబ్జా చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఇచ్చిన అర్జీలను గుర్తించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. లేని పక్షంలో సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శులు సహాయ కార్యదర్శులు సభ్యులు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు 500 మంది పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ భవన్‌కు స్థలాన్ని కేటాయించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16: అంబేద్కర్ విగ్రహ నిర్మాణ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు మరియు బుధవారం సాయంత్రం నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమావేశం జరిగినది. ఈ సమావేశంలో అధ్యక్షులు మేకల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి ఏసివి సుబ్బయ్య, ట్రెజరర్ ఎన్ జాన్సన్ ఉపాధ్యక్షులు బాయికాటి బెనర్జీ గుర్రం లక్ష్మి కొమ్ముపాలెం చిరంజీవి బెల్లం రాజ్ కుమార్ సర్వయ్య, రాము దేవ నగర్ మొదలగువారు జిల్లా కలెక్టర్ తో సమావేశము జరిగినది ఈ సమావేశంలో మేకల లింగస్వామి అధ్యక్షులు, ఏ సి వి సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి, మాట్లాడుతూ ఎన్నో సంవత్సరములు నంద్యాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు స్థలమును కేటాయించకపోవడం గత అధికారుల నిర్లక్ష్యమే కారణమని అయితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన స్థలానికి నంద్యాల పద్మావతి నగర్ లోని ఇండోర్ స్టేడియం ఆవరణ లోని స్థలమును జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మనజీర్ జిలాని సామున్ స్థలమును కేటాయించడం బడుగు బలహీన వర్గాలకు ఇది ఒక సంతోషదాయాకమని, వ్యక్తము చేయడం జరిగినది. ప్రస్తుత జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థల ప్రతిష్టాపనకు నాంది ప్రస్తావన జరిగినది అన్నది వాస్తవం మరి ముఖ్యముగా స్థల సాధనకు తమ సంపూర్ణ సహకార అందించిన వారిలో డి ఆర్ ఓ పుల్లయ్య, సబ్ కలెక్టర్ శ్రీనివాసులు, డి.ఎస్.పి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డిమరియు సాంఘిక సంక్షేమ శాఖ సాధికారిత అధికారిని శ్రీమతి చింతామణి మొదలగు వారందరికీ కమిటీ ధన్యవాదాలు తెలపడం జరిగినది.
అటులనే కలెక్టర్ మనజీర్ జిలాని సమున్ ఆధ్వర్యంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనమునకు నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరముల స్థలమును కేటాయించవలసినదిగా



కోరుతూ ఒకవేళ స్థలం లభ్యం కానీ పరిస్థితులలో ఏదేని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఉన్న స్థలమును కేటాయించవలసినదిగా ప్రతిపాదించడం జరిగినది.

# విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ వైసిపి ప్రభుత్వం.-భూమా

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 16:
రాష్ట్రంలో నాలుగేళ్ల వైసిపి పాలనా లో వైసిపి ప్రభుత్వం విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ అని భవిష్యత్తుకు గ్యారంటీ టిడిపి ప్రభుత్వానికే సాధ్యం అవుతుందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.
తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమం నంద్యాల మండలం సుబ్బారెడ్డి పాలెం,బ్రాహ్మణ పల్లె గ్రామాల్లో నంద్యాల నియోజక వర్గ టిడిపి ఇంఛార్జి భూమా బ్రహ్మానందరెడ్డి నిర్వహించారు
ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చేరుకున్న భూమా కు ప్రజలు ఘన స్వాగతం పలికారు...అనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల తో కూడిన బ్యానర్ తో ఆయా గ్రామాల్లో భూమా ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని టిడిపి అధికారలోకి వచ్చాక తల్లికివందనం" పథకం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15,000 లు ,18 ఏళ్ళు నిండిన స్త్రీకి " ఆడబిడ్డనిధి " కింద నెలకు 1500 రూపాయలను నేరుగావారిఖాతాల్లో జమ చేస్తామని ,"దీపం " పథకం ద్వారా ప్రతి కుటుంబానికి
ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తామని,"ఉచిత బస్సు ప్రయాణం " పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణ సౌకర్యం కలిగిస్తామని,
"అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని"
"యువతకి నిరుద్యోగ భృతి 3000 చొప్పున ప్రతి నెల ఇస్తామన్నారుఅనంతరం భూమా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వేదిక విధ్వసంతో మొదలు పెట్టి నాలుగేళ్లుగా రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశ నంచేసారన్నరు.
రాష్ట్రంలో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగన్ వస్తె వర్షాలు వస్తాయని చెప్పుకునే వారు నేడు ఆగస్టు నెల వచ్చినా సాగునీరు అందించలేని దుస్తితి లో వైసిపి ప్రభుత్వం వుందన్నారు.నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేటికీ కర్నూలు కడప కాలువకు నీళ్ళు రాక రైతులు ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే కి చేమకుడ కుట్టినట్లు లేదన్నారు.నంద్యాల నియోజక వర్గంలో టిడిపి హయాంలో పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకు పోయాయని నేడు వీధి దీపాలు లేక



గ్రామాలు అంధకారంలో పారిశుధ్యం లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని భూమా ఆవేదన వ్యక్తంచేశారు.2024ఎన్నికల్లో వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించి టిడిపి నీ అధికారంలోకి తెచ్చుకుంటేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని భూ మా తెలిపారు.ప్రతి ఒక్క కార్యకర్త టిడిపి అధికారలోకి రావడానికి కృషి చెయ్యాలని భూమా పిలుపు నిచారు..కార్యక్రమంలో గురునాధ రెడ్డి, జమాల్, సుబ్బరెడ్డి పాలెం గ్రామ నాయకులు, ఆది రెడ్డి, సుధకర రెడ్డి, కోటి రెడ్డి, బ్రహ్మణ పల్లె నాయకులు సురేద్ర రెడ్డి, మహెంద్ర రెడ్డి, నరెంద్ర రెడ్డి, తెలుగుదేశం కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.


# అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన BRS పార్టీ రాష్ట్ర యువజన నాయకులు డా.వి.యం.అజయ్..

., మనవపాడు:-మానవ పాడు మండలం కొర్విపాడు గ్రామ సర్పంచ్ అయిన శ్రీ.శ్రీనివాసులు సోదరుడు అయిన శ్రీ.గోవింద్ అనారోగ్యంతో బాధపడుతు చికిత్స నిమిత్తం కర్నూల్ లోని ప్రభుత్వ జనరల్ హాస్పటల్ లో చికిత్స పొందుతూన్నారు విషయం తెలుసుకున్న %దీ=ూ% పార్టీ రాష్ట్ర యువజన నాయకులు డా.వి.యం.అజయ్ హాస్పటల్ కు వెళ్లి వారిని పరామర్శించి అక్కడి వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు..డా.అజయ్ వెంట మానవపాడు మండల %దీ=ూ% పార్టీ అధ్యక్షుడు శ్రీ.నాగేశ్వర్ రెడ్డీ, సర్పంచ్ శ్రీనివాసులు,మదు ఉన్నారు..



# చంద్రబాబును విమర్శించే అర్హత మంత్రి పేర్ని నానికి లేదు -మద్దికెర కైలాస్

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
దేశ రాష్ట్ర భవిష్యత్తుకు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా నిన్న జరిగిన స్వాతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండా పట్టుకుని రెండుకిలోమీటర్లు వాక్ చేసి 2047విజన్ కలిగిన దశ దిశ నిర్దేశం కలిగిన నాయకుడుగా చంద్రబాబునాయుడుని చూసి ఆయన పాల్గొనే కార్యక్రమానికి వేలాదిమంది వివిధ రకాల కు చెందిన ప్రజలు,మేధావులు వచ్చి బ్రహ్మరద%శీ% పడుతుంటే ఓర్చలేక సహించలేక భయబ్రాంతులకు గురైనటువంటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఉన్న మంత్రి పేర్ని నాని చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మద్దికేర కైలాస్ తీవ్రంగా ఖండించారు. ఇకమీదట రేపు శుక్రవారం యువగలం



పాదయాత్ర లోకేష్ కృష్ణాజిల్లాలో ప్రవేశం చూస్తే ఒక జనప్రభంజనం చూసి భయంతొ పోసుకోవాలని, వైసార్సీపీ పార్టీకి మొత్తం వణుకు పుడుతుంది.2024లొ వచ్చే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని అనేక ఆలోచనలె ఎక్కువగా మీ ఎమ్మెల్యే లకు తెలుసుకోవాలని హితవు.పలికారు ఈ రాష్ట్రంలో ఎవరు చంద్రబాబు గారిని విమర్శించే నైతిక అర్హత లేదని మద్దికెర కైలాస్.అన్నారు

## సోయా చిక్కుడు లో పల్లా తెగులు నివారణ చర్యలు




. ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 16:
నంద్యాల మండలం పులిమద్ది గ్రామ రైతు భరోసా కేంద్రం నందు ఈరోజు వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల కీటక విభాగ శాస్త్రవేత్త డాక్టర్ శివరామకృష్ణ గారు పులిమద్ది గ్రామ రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు పులిమద్ది గ్రామాన్ని పరిశోధన స్థానం వారు దత్తత గ్రామంగ స్వీకరించడం జరిగిందని తెలియజేయడమైనది. ఇందులో భాగంగా గ్రామంలోని సోయాచిక్కుడు పొలాన్ని సందర్శించి పల్లాకు తెగులు గుర్తించడం జరిగింది. పల్లాకు తెగులు నివారణకు గాను ఫ్రైడ్- 0. 2గ్రా/లీ, ట్రైజోఫాస్- 2 గ్రా/లీ, అసిఫేట్ -1.5గ్రా/లీ నీటి కి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. అలాగే తెల్ల దోమ ఉధృతి అరికట్టడానికి పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 30-40 అమర్చుకోవలెనని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం నందు గ్రామ పెద్దలు, రైతులు ,వి ఏ ఏ సురేష్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# ఓటర్ల నమోదు కై అవగాహన ర్యాలీ.




ఆంధ్ర ప్రగతికి నంద్యాల ఆగస్టు 16:
ఓటర్ నమోదుకై జె సి ఎస్ కన్వీనర్ సన్నల సాయిరాం రెడ్డి గారి ఆధ్వర్యంలో 15వ వార్డులో వార్డు ప్రజలు ,విద్యార్థులు, కాలేజీ అధ్యాపక బృందం అందరూ కలిసి స్థానిక గిరిజన సెంటర్ నుండి వార్డు మొత్తం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సన్నల సాయిరాం రెడ్డి గారు మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యం లో ఒక ఆయుధం లాంటిదని మన ఓటు ద్వారా ఎన్నుకొనే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల ద్వారా మన దైనందిక జీవితం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రపంచంలో చాలా దేశాల్లో ఓటు హక్కు కోసం నిరసనలు ర్యాలీలు నిర్వహించడం జరిగిందని దాని తదనంతరం దశలవారీగా వారికి ఉన్న సంపద ,హోదా, స్త్రీ పురుష భేదాల ద్వారా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. భారతదేశంలో అటువంటివి ఏమీ లేకుండా మతం, కులం ప్రాంతం ,తెగ భిన్న సంస్కృతులు సంపద ,హోదా ,స్త్రీ పురుష భేదాభిప్రాయం లేకుండా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని తెలిపారు. కావున ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని 18 సంవత్సరాల నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలని ఓటర్ కార్డులో ఎటువంటి సవరణ చేసుకునే అవకాశం కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 21 వరకు సమయం ఇచ్చిందని తెలిపారు.

# రెండవ దశ రీసర్వే పనులు పూర్తి చేయండి.

## -వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 16:
జిల్లాలో చేపట్టిన రెండవ దశ రీసర్వే పనుల ప్రక్రియను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, మండల తహసీల్ధార్లను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి రీసర్వే, అసైన్మెంట్ భూములు, భూసేకరణ, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై ఆర్డీఓలు, అన్ని మండలాల తాసిల్దార్లు, ల్యాండ్ అండ్ సర్వే అధికారులతో వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ దశ రీ సర్వే పనుల పక్రియకు సంబంధించి 76 గ్రామాలకు గాను 23 గ్రామాలలో పూర్తయిందని, మిగిలిన 53 గ్రామాలలో ఆగస్టు 31వ తేదీ లోపు రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అన్ని మండలాల తాసిల్దార్లు, ల్యాండ్ అండ్ సర్వే అధికారులను ఆదేశించారు.జాతీయ రహదారి 340 సి కి సంబంధించి నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, ఆత్మకూరు మండలాల్లో పెండింగ్ ఉన్న 640 క్లైయిమ్ లను ఆర్డీవోలు, సంబంధిత మండల తాసీల్ధార్లు నాలుగు రోజుల్లో పూర్తి చేసి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 167 కేకు సంబంధించి కల్వకుర్తి నుండి నంద్యాల వరకు వెలుగోడు, ఆత్మకూరు, బండి ఆత్మకూరు, కొత్తపల్లి, నంద్యాలలలో పెండింగ్ లో ఉన్న కేటగిరిజైషన్ ఆఫ్ ల్యాండ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పంపాలని కలెక్టర్ ఆదేశించారు.
ఇంటింటి ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి ఫార్మ్-6 కింద 7,261, ఫార్మ్-7 కింద 5,143, ఫార్మ్-8 కింద 20,574 క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నాయని.... ఇప్పటివరకు 63 శాతమే



పూర్తయిందని మిగిలిన 37 శాతాన్ని ఈనెల 21వ తేదీలోగా వెరిఫికేషన్ పూర్తి చేసి ఓటర్ల జాబితాలో సవరించాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పుల్లయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి హరికృష్ణ, కలెక్టరేట్ లోని సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు

# కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వండి.

## -ప్రతి గురువారం ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించండి
## -పరిశ్రమలు, ఇతర ప్రాధాన్యతా రంగాలకు లక్ష్యం మేరకు రుణాలందించండి.
## -స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు.
## -బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సామూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 16:
వ్యవసాయంపై ఆధారపడి కౌలు చేసుకుంటున్న రైతులకు విరివిగా రుణాలందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ బ్యాంకర్లను సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, ఆర్బిఐ ఏజీఎం మహమ్మద్ జైర్ రెహమాన్, నాబార్డ్ డిడియం సుబ్బారెడ్డి, యూబీఐ రీజినల్ హెడ్ పి.నరసింహారావు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ హెడ్ పివిస్ నవీన్ కుమార్, ఎల్డియం రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, తదితరులు, మెప్మా, వ్యవసాయ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ లో 20,600 మందికి సి.సి కార్డులు జారీ చేశామని... వ్యవసాయంపై ఆధారపడి కౌలు చేసుకుంటున్న రైతులందరికీ విరివిగా రుణాలందించాలని బ్యాంకర్లను సూచించారు. కౌలు రైతులను బ్యాంకుల వారీగా లక్ష్యాన్ని కేటాయించి సంబంధిత జాబితాలను బ్యాంకర్లకు అందచేయాలని జిల్లా వ్యవసాయాధికారిని కలెక్టర్ ఆదేశించారు.
ప్రతి గురువారం ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అర్హత మేరకు రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ సూచించారు.
అలాగే 132 చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలందించి యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి ఉపాధి కల్పనకు తోడ్పాటును అందించాలన్నారు. జగనన్న బడుగు వికాసం కింద బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ప్రాధాన్యతనిచ్చి విరివిగా రుణాలు అందించాలని కలెక్టర్ ఆశించారు. పీఎంఈజీపి, స్టాండ్ ఆఫ్ ఇండియా, ముద్ర స్కీము రుణాలకు సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి అర్హులయిన వారందరికీ రుణాలను అందించడంలో బ్యాంకర్లు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. జగనన్న తోడు పథకం క్రింద వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.




చెంచుగూడెంలలోని ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించి ఖాతాలు లేని చెంచులందరికీ ఖాతాలు ప్రారంభించి బ్యాంకింగ్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఎల్డిఎంను ఆదేశించారు. వ్యవసాయం, మత్స్యశాఖ, పశుసంపద రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలన్నారు.
నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు రూపొందించి అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని సూచించారు. ఫిష్ ఆంధ్ర పథకం కింద మత్స్యకారులను ప్రోత్సహించి విరివిగా రుణాలు అందజేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్ అన్ని సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా"గడప గడపకు మన ప్రభుత్వం " 200 రోజుల సంబరాలు

**200 రోజులు పూర్తిచేసుకున్న కార్యక్రమం...**

**-ఎమ్మెల్యే మరియు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించిన నాయకులు.**

**-హాజరైన మేయర్,డిప్యూటీ మేయర్ తదితరులు.**

ఆంధ్ర ప్రగతి కల్లూరు ఆగస్టు 16:
కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నేటితో 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగాఎమ్మెల్యే శ్రీ.కాటసాని రాంభూపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మని ప్రియతమ యువనాయకులు, పాణ్యం యువనేతకాటసాని శివనరసింహ రెడ్డిని భారీ గజమాల తో ఘనంగా సన్మానించిన వైఎస్సార్ సీపీ నాయకులు.అనంతరం కేక్ కటింగ్ చేయించి శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు.
అనంతరం మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు అర్బన్:నగర మేయర్ బీవై.రామయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఎమ్మెల్యే మరియు మేయర్ వార్డులోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీమతి.సిద్దారెడ్డి రేణుక,16 వార్డులలోని కార్పొరేటర్లు,పలు కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు,పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు,



సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఒక వరం.

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 16:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్ నగర్ నందు 136వ రోజు వార్డు ఇంచార్జ్ టీవీ రమణ కౌన్సిలర్ సావిత్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు ప్రతి గడప తిరుగుతూ లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు వార్డు ప్రజలు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల్లో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ



పథకాలను ప్రవేశపెట్టిందని, అవి తమకు అందుతున్నాయని, సీఎం వైఎస్ జగన్ పాలన బాగుందంటూ సంతోషం వ్యక్తం చేశారు. కరోనా కష్టకాలంలో కూడా తమకు అండగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి కి ఎల్లవేళలా తమ ఆశీస్సులుంటాయని దీవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ నగర్ లో ఐదవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు మరియు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగనన్న రూపొందిం చారన్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం గురించి ప్రజల నుంచి అడిగి తెలుసుకోవడం జరిగిందని. ప్రజల సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అంకాలయ్య, బాబురావు, నరసింహరావు ,తిరుపతయ్య, జాకీర్ హుస్సేన్, అన్వర్ భాష, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పుల్లమ్మ, వెంకటస్వామి, ఆచారి, రాము ,బాబు ,చిరు, సోమశేఖర్ ,శివ ,గోరే ,ముర్తుజాచెన్నప్ప ,మరియు వార్డు సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మాల్యాల లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కేసి కెనాల్ కు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే ఆర్థర్.



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఆగస్టు 16:
నందికొట్కూరు నియోజకవర్గం లోని కెసి కెనాల్ ఆయకట్టు రైతుల నీటి అవసరం గురించి, మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారితో సంప్రదించి, సంబంధిత జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్, నంద్యాల జిల్లా కలెక్టర్, CE, SE, అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించి, వారి సహకారంతోఈ రోజు అనగా తేది.16-08-2023 న నందికొట్కూరు మండలంలోని మల్యాల గ్రామం వద్ద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ రెండు మోటర్ల ద్వారా 674 క్యూసెక్ ల నీటిని కే.సి.కెనాల్ కు, రెండు మోటార్ల ద్వారా HNSS కాలువకు 674 క్యూసేక్ ల నీటిని విడుదల చేసిన మన నందికొట్కూరు శాసనసభ్యులు శ్రీ తొగురు ఆర్థర్. అనంతరం జరిగిన కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, సకాలంలో వర్షాలు అనుకూలంగా లేకపోవడంతో నీటి లభ్యతను బట్టి కాస్త ఆలస్యంగా వీటిని విడుదల చేయడం జరిగిందే తప్ప, రైతులకు ఏ కష్టం వచ్చినా మన ముఖ్యమంత్రి గారు, తాను ముందుంటామని తెలియజేయడం జరిగింది. కాస్త లేటైన నీటిని విడుదల చేసినందుకు కే.సి.కెనాల్ ఆయకట్టు రైతాంగం హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ం

# స్వర్ణకార సేవా సంఘం ఆధ్వర్యంలో సహకారం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
గత వారం ప్రమాదానికి గురైన మన నంద్యాల స్వర్ణకార సంఘం సభ్యులు అనిల్ కు నంద్యాల బులియన్ మర్చంట్ అసోసియేషన్ మరియు నంద్యాల స్వర్ణ కార సేవా సంఘం అధ్యక్షులు పి ఉస్మాన్ మరియు డిఎస్ హాజీ మొహమ్మద్ హనీఫ్ అండ్ సన్స్ ట్రస్ట్ అధ్యక్షులు డిఎస్ రసూల్ వారి ఆధ్వర్యంలో 72,200 కలెక్ట్ చేయడం జరిగినది బులియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గంగిశెట్టి విజయ్ చేతుల మీదుగా ఆర్థిక సాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు శ్రీ గంగిశెట్టి విజయకుమార్ డిఎస్ జాఫర్ హుస్సేన్ సుధాకర్ వేణుగోపాల్ అన్సర్ పెద్ద ఉస్మాన్ చిన్న ఉస్మాన్ డిఎస్ రసూల్ దస్తగిరి గారు తదితరులు హాస్పిటల్ కి వెళ్లి బాధితునికి పరామర్శించి తమ వంతు సాయం చేయడం జరిగిందిజరిగింది.





# స్వాతంత్రదినోత్సవ చెస్ పోటీల జిల్లా విజేతలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన చెస్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ బహుమతి ప్రధానోత్సవం లో నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు జ్ఞాపికలు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల విజేతలు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ కళాశాల ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు వ్యాయామ ఉపాధ్యాయులు రాజా చక్రవర్తి,సుజాత పాల్గొన్నారు.
జిల్లా స్థాయి పోటీల విజేతలు:బాలురలో ప్రథమ ద్వితీయ స్థానాలు నంద్యాల కు చెందిన హర్షవర్ధనాచారి, భానుతేజ రెడ్డి, బాలికల విభాగంలో ఆళ్లగడ్డకు చెందిన కె. రిషిత భాయ్ ప్రథమ స్థానంలో,వెలుగోడుకు చెందిన దీక్ష శ్రీ ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.

# రాష్ట్ర రాజధాని ఎక్కడో చెప్పలేని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
దేశాన్ని మతోన్మాదంతో పాలిస్తూ దేశంలో ఉన్న ప్రభుత్వం రంగ సంస్థలను అంబానీ అదానిలకు అమ్ముతూ వారికి ఊడిగం చేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ నుండి దేశాన్ని కాపాడుకునేందుకు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రాజధాని ఎక్కడో వివరించకుండా వ్యతిరేకిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బస్సు యాత్ర ఆగస్టు 17న విశాఖ నగరంలోని ఉక్కు పరిశ్రమ నుండి బయలుదేరి 26 జిల్లాల పర్యటించి సెప్టెంబర్ 8వ తేదీ లక్షలాది మందితో భారీ బహిరంగ సభ తిరుపతి నగరంలో జరుగుతుందని కార్యక్రమాలను జయప్రదం చేసేందుకు నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క కార్యకర్త నుండి నాయకుల వరకు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పుళ్ళ నాగేశ్వరరావు. పిలుపునిచ్చారు.

పట్టణంలోని సిపిఐ కార్యాలయం ( స్వామి రెడ్డి భవన్ ) నందు సిపిఐ జిల్లా సమితి సమావేశం జిల్లా సమితి సభ్యులు నరసింహులు అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.
దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఎర్రకోటపై ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జండా ఆవిష్కరణ చేసేందుకు 10 లక్షలు ఇచ్చి వేడుకలు జరుపుకోవడం దేశ ప్రజలను అవమానపరిచే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ




తీరు సిగ్గుచేటని విమర్శించారు.
రాష్ట్రంలో నాలుగు నెలల సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరుతో ప్రజా వ్యవస్థను చిన్నా భిన్నం చేయడమే కాకుండా రాష్ట్ర రాజధాని నిర్మాణం పై సరైన సమాధానం చెప్పలేక ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు చేపిస్తూ తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వాన్ని మంట కలిపే విధంగా రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నాడని ఆరోపించారు.
సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు.
మాట్లాడుతూ
దేశంలో రాష్ట్రంలో మతోన్మాదం దౌర్జన్యాల ప్రజా వ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తున్న ప్రభుత్వాలపై రాష్ట్ర ప్రజలకు వివరించేందుకు. దేశాన్ని రక్షించండి- రాష్ట్రాన్ని కాపాడండి నినాదంతో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో బస్సు యాత్ర సాగుతుందని అందులో భాగంగా నంద్యాల జిల్లాకు ఒకటో తేదీ నంద్యాల పట్టణంలో ప్రవేశిస్తుందని రాష్ట్రంలో నీటి ప్రాజెక్టుకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు నిరసిస్తూ నీటి ప్రాజెక్టులపై రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుందని మూడో తేదీ డోను పట్టణంలో జరిగే బహిరంగ సభ జయప్రదం చేసేందుకు జిల్లా కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు పట్టణ మండల కార్యదర్శి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ముస్లిం అట్రాసిటీ చట్టం కోసం కలిసి పోరాడుదాం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
నంద్యాల పట్టణంలోని స్థానిక సూరజ్ హెూటల్ నందు ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంలో ముస్లింలకు రక్షణ ఎక్కడ అనే నినాదంతో రౌండ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ రౌండ్ టేబుల్ సమావేశం నందు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు దస్తగిరి తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ముఖ్య అతిధులుగా మరియు వివిధ పార్టీల ముస్లిం ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగిందని ఫెడరేషన్ నాయకులు మహబూబ్ బాషా. సుహైల్ రానా పేర్కొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో ముస్లింలపై జరుగుతున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది కాబట్టి దీనికి అట్రాసిటీ చట్టం ఒక్కటే మార్గమని సమావేశంలో తీర్మానం చెయ్యడం జరిగిందని ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్ని ముస్లిం సంఘాలను కలుపుకుని ముస్లిం అట్రాసిటీ చట్టం కోసం పోరాటం కొనగిస్తామని తెలిపారు ఇందులో భాగంగా త్వరలో రాష్ట్ర గవర్నర్ ను కలవనున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ముస్లిం జాయింట్ యాక్షన్.కమిటీ నాయకులు గన్ని కరీం. అత్తవుల్లా ఖాన్ మరియు.అన్ని రాజకీయ పార్టీల నేతలు ముస్లిం ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వైద్యవిద్యను అంగడిలో సరుకుగా మార్చిన జగన్ సర్కార్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 16:
రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం వైద్యవిద్యను అంగడిలో సరుకుగా మార్చి, వ్యాపారమయం చేయడానికి తీసుకువచ్చిన 107,108 జీవోలను తక్షణమే రద్దు చేయాలని బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పద్మావతి సర్కిల్ వద్ద నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్ ఎండి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరం నుండి నంద్యాల,విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నంలో ఐదు మెడికల్ కాలేజీలను ప్రారంభించిందని అన్నారు. అయితే ఈ మెడికల్ కాలేజీల్లో సీట్లను %బూ% కేటగిరి కన్వీనర్ కోటా-50శాతం , %దీ% కేటగిరి సెల్ఫ్ ఫైనాన్సింగ్ -35 శాతం, సి కేటగిరి ఎన్నారై కోటా 15 శాతం మూడు కేటగిరిలుగా వర్గీకరించి ఫీజులను వరుసగా 15వేలు, 12 లక్షలు, 20 లక్షలు రూపాయలుగా ప్రభుత్వం నిర్ణయిస్తూ 107,108 జీవోలను జారీ చేసిందని అన్నారు. ప్రభుత్వ వైద్య కాలేజీల్లో ఇప్పటి వరకూ 100 శాతం సీట్లను కన్వీనర్ కోటా క్రిందనే భర్తీ చేసే వారని, నేడు బి, సి కేటగిరీలుగా మార్చి వైద్య విద్యను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు దూరం చేస్తుందని





అన్నారు. అంతేకాకుండా మెరిట్ విద్యార్థులకు నష్టం జరుగుతుందని అన్నారు. వైద్య కళాశాలల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుందని, జాతీయ వైద్య మండలి అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం బి, సి కేటగిరిలుగా చేసి ఫీజులు ఎలా నిర్ణయిస్తుందని ప్రశ్నించారు. పేద బడుగు విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేసే 107,108 జీవోలను తక్షణమే రద్దు చేయాలని, అలాగే పీజీ మెడికల్ మరియు డెంటల్ కాలేజీల్లో పెంచిన 15 శాతం ఫీజులను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పి పాఠశాల విద్యను ధ్వంసం చేసిందని, పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యకు ఫీజు రియంబర్స్ మెంట్ ను 77 జీవో తెచ్చి గత మూడు సంవత్సరాల నుండి వేలాది మంది పేద విద్యార్థులు పీజీ విద్యకు దూరం చేసిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని విద్యార్థులకు వారు పిలుపునిచ్చారు.

# కళ్యాణ లక్ష్మీ,షాది ముబరకు చెక్కుల పంపిణీ

(అల్లంపూర్ ఆగస్టు 16 వడ్డేపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల వారికి 36 మంది 3,604,176/- లక్షల రూపాయల గాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబరకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఆడపిల్లల తల్లికే కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. పేదింటి ఆడపిల్ల పెళ్లి భారం కాకుడదన్న ఉద్దేశ్యం తోనే సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టి పేదలకు అండగా నిలుస్తుందన్నారు అలాగే కాన్పు సమయంలో అంగన్ వాడీల ద్వారా పాలు, గుడ్లు, మంచి భోజనాన్ని గర్భిణీ స్త్రీలకు పోషకాహార రూపంలో అందజేస్తున్నామని,ప్రసవసమయంలో ప్రభుత్వాసుపత్రికి వస్తే పన్నెండు వేల రూపాయలు, కేసీఆర్ కిట్, అందజేస్తున్నామన్నారు.ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# స్వీప్ యాక్టివిటీ ని విజయవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి:
ఓటు హక్కు అర్హత ఉన్న ప్రతి వ్యక్తి కి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసే విధంగా గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం చేయించాలని జాయింట్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుండి కలెక్టర్లు, స్వీప్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18-19 సంవత్సరాల వయస్సు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా స్వీప్ యాక్టివిటీ ద్వారా మండల, గ్రామ స్థాయిలో ప్రచారం చేయించాలని సూచించారు. అదేవిధంగా డివ్యంగులు, ట్రాన్స్ జెండర్స్ లు ప్రతి ఒకరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చూడాలన్నారు. గ్రామ మండల స్థాయిలో ఇంటింటికి వెళ్లి 18-19 సంవత్సరాల వయస్సు కలిగిన వారు ఎవరైనా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోలేని వారు ఉన్నారా అనేది తెలుసుకునే విధంగా చూడాలన్నారు. కళాశాలలో ఓటరు నమోదు పై ప్రచారం చేయాలని, చునావ్ పాఠశాల యటివిటిలు చేయించాలని సూచించారు. పిల్లలకు ఎన్నికల అవగాహన కలిగించే విధంగా ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించాలని తెలియజేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త ఓటరు నమోదుకై వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో స్వీప్ యాక్టివిటీ పెంచడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఆర్డీవో పద్మావతి, స్వీప్ నోడల్ అధికారి రమేష్ రెడ్డి, రామ మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.